

బొడ్డపాటి అన్నపూర్ణాదేవి

"డోంట్ వర్రీ" అంది అనుపమ అంతా విని

తన సమస్యను అంత తేలికగా తీసేయటంలో "నువ్వలా అంటావని తెలుసు" సరళ బాధగా అంది.

"అలా అనక ఎలా అననే పిచ్చిమొద్దూ! ఇది ఎన్నో శతాబ్దం! ఈ కాలంలో కూడా అమ్మాయిలు వెర్రి వెంగళప్ప చేసుకొన్నాడని వర్రి అవుతూ కూర్చోవాలంటావా?" అంది అనుపమ విలాసంగా నవ్వేస్తూ.

"వెర్రి వెంగళప్పతో నా పెళ్లి నిశ్చయమయి సంవత్సరమైంది. సుందరాన్ని. నన్నూ కలిపి మీరందరూ మొన్న మొన్నటి దాకా వేళాకోళాలు, హాస్యాలు చేస్తూ వచ్చారు. నిన్నటిదాకా నువ్వుకూడా నన్ను 'సరళాసుందరం' అనే పిలుస్తూ, నన్ను సిగ్గుల్తో ముంచెత్తావు చాలామందికి నేనతని కాబోయే భార్యగానే తెలిసిపోయింది.

నేను కూడా ఈ సంవత్సరమంతా మధు రోహలతో గడిపేశాను. మీరు చేస్తున్న హాస్యాలు, సుందర్‌ను నా మనో మంది రంలో ప్రతిష్టించుకునేలా చేశాయి. ఆ ఊహలన్నీ '' సరళ కంఠం డగ్గుత్తిక పడింది.

'సరూ!' అంది అనుపమ దిగ్భ్రమతో.

''నిజం అనూ! మామయ్యను ఒప్పించ టానికి మనసు రాకా, సుందర్ నాకేమీ కాడని మనసు మార్చుకోలేకా '' ఆగి పోయింది.

''మామయ్యే మంటున్నాడు?'' ఆరాగా అడిగింది అనుపమ

''ఏమంటాడు! వాళ్ల ఆత్యాశలకు, వక్రబుద్ధికీ మామయ్యకు అసహ్యమేస్తుంది. పెంచి పెద్దచేశామని, ఆస్తంతా దానికే ఇవ్వాలని రూలెక్కడుంది. నేను నిస్సంతు నయితే మాత్రం? ఏ సమాజానికో రాసే స్తాను. తాంబూలాలు పుచ్చుకున్న నాడు మాట్లాడుకొన్న కట్నాన్ని మించి పైగా ఇవ్వనంటున్నాడు. సుందరం తండ్రేమో, ఆస్తంతా పెళ్ళికిముందే రాస్తేగాని, పెళ్ళి పీటలమీద కూర్చోనివ్వ నంటున్నాడు.''

''అయితే సుందర్ ఏమంటాడు?'' క్యూరియస్‌గా అడిగింది అనుపమ.

''ఏమంటాడు! ఈ రగడ జరిగిన తర్వాత నాతో మాట్లాడింది ఒక్కటే మాట ''మామయ్యను ఒప్పించలేవా సరూ'' అని అంది సరళ.

''అబ్బ! మంచి మగాడే!'' ఎక సెక్కంగా అంది అనుపమ.

''దాదాపు సుందర్ వాళ్లు మా సంబంధం వదులుకున్నట్లే'' జీరగొంతుతో పలికింది.

అనుపమ సరళకేసి క్షణం చూసి ''సుందర్ కాదంటే మరో సంబంధమే రాదని నీకు భయం కదూ. నేను హామీ ఇస్తున్నాను. సుందర్‌లాగా డాక్టరుని తేలేకపోయినా భార్యను పోషించగలవాడ్ని నేను తెస్తాను సరా'' క్షణం ఆగి ''అతను కాదన్నాడని నువ్వింక పెళ్ళి కాదని కృంగి పోవటం ప్చ్! ఐ హేట్ దట్ '' అంది అనుపమ.

''నీకలానే వుంటుందిలే. ఆడపిల్లకు అన్నివిధాల కుదిరిన పెళ్లి ఆగిపోయిం దంటే-''

''అబ్బబ్బ! ఏం మునుగుకు పోదు కానీ లేలే! 'ముగ్గురమ్మాయిలు' సినిమా చూద్దువు అప్పుడైనా కాస్త ధైర్యం వస్తుంది'' అంది అనుపమ సరళ భుజం పట్టి లేపబోతూ.

'నాకు రావాలనే లేదు ..' అంది సరళ. అనుపమ కుర్చీలోంచి లేచిందల్లా తిరిగి కూర్చుంటూ ''అయితే సుందర్‌ను కాళ్లా వేళ్లా పడైనా పెళ్లి చేసుకుంటానంటావ్!? నీ బలహీనత తెలిసే అలా పేచీ పెడు తున్నారు. ఎప్పుడయితే వాళ్లలా పేచీ మొదలెట్టారో అప్పుడు నువ్వెంటనే ''మిష్టర్ సుందర్! నాకు కావలసింది కీలు బొమ్మకాదు వ్యక్తిత్వం,స్వతంత్రనిర్ణయం గల వ్యక్తి మిమ్మల్ని నేను చేసుకోను.. అని అనేయాల్సింది. అప్పుడు సుందరే రార్! ఆడపిల్ల నన్ను తిరస్కరించట మేమిటని,' నీ కాళ్ళవేళ్ళ పడి బ్రతిమాలు కుని '' మధ్యలోనే నిరాశగా నవ్వేసింది సరళ.

''సుందర్‌కేమిటి తక్కువ.''

''బుద్ధి తక్కువ'' చటుక్కున అనే

పిండి అనుపమ

''అతను మగవాడు! అతను నా సంబంధం 'కేన్సిల్' చేసుకున్నంత మాత్రాన అతనికి సంబంధాలు రాకపోవు. అంతెందుకు మన లత వాళ్ల ఫాదర్ అప్పుడే నెగోషియేషన్స్ ప్రారంభించారు. రేపో ఎల్లుండో సుందర్ వెళ్తాడు ''

''ఆఁ!'' ఆశ్చర్యం వెలిబుచ్చింది 'మన లతేనా' అడిగింది అనుపమ

''అవును మన లతే'' అని తల దించు కుంది సరళ

''సుందర్‌కూ నీకూ పెళ్ళి కాబోతుం దని తెల్సు కదా ''


''తెలుస్తే! సుందర్ వాళ్లు 'డ్రాప్' చేసుకున్నారని తెలుసు ఎమ్. డి. చదివి అందగాడయిన సుందరంలాంటి పెళ్ళి కొడుకు కోసం, లతా వాళ్ల ఫాదరేమిటి డబ్బు ఇవ్వగల అందరూ ముందుకు వస్తారు ''

''అదే అదే! అక్కడే వచ్చింది మీ లాంటి ఖరీదయిన మనుష్యులందరూ అన వసరంగా డాక్టర్స్‌కీ, ఇంజనీయర్స్‌కీ ధర పెంచేశారు. అందుకే వాళ్లలా ఇంకా కొమ్మెక్కి కూర్చుంటున్నారు ప్రతివాళ్లు వాళ్ల వాళ్ల అమ్మాయిలను డాక్టర్స్‌కీ ఇంజనీయర్‌కీ ఇవ్వాలని ఉబలాటపడటం ప్రతి అమ్మాయి డాక్టర్ భార్య కావటం కోసం తహతహ పడటం-'' తలదించు కుంది సరళ.

'ప్రొఫెషనల్ కోర్సెస్ చదివిన వాళ్ళు కంపేరిటివ్‌గా చూస్తే తక్కువ వుండటం, అందుకు పోటీలుపడి అమ్మా యిలు తండ్రులు ముందుకు రావటం-ఛ! ఛ! నువ్వూ అంతేలే! డాక్టరు భార్యవు కావాలని కలలు కన్నావ్ మామూలు ఉద్యోగస్తులు, మీలాంటి వాళ్ల దృష్టిలో పెళ్ళికొడుకులు కారా ఏం '' సరళ చిన్న బుచ్చుకోవటం చూసి తగ్గింది-

''నిజం సరళా! డాక్టరయితే మాత్రం ఎందుకు కట్నం యెక్కువ ఇవ్వాలి ఏదో ఇంత ఇస్తాం మీ కిష్టమయితే చేసు కోండి అని బెట్టుసరిగా వుంటే వాళ్ళ 'రేట్సలా' పెరిగిపోవు చచ్చినట్లు వస్తారు-''

''నువ్వనుకుంటున్నావు మనం కాక



బోతే ఇంకెవరూ ఆడపిల్లలే లేరన్నట్లు మాట్లాడతావు ''

''అందరూ అలాగే పట్టుపట్టాలి. ఒకే పాట పాడాలి అప్పుడు డాక్టర్సుకీ, ఇంజనీయర్స్‌కీ పెళ్ళి అవదు'' కసిగా అంది.

''ఫో, తిక్కమాటలు నువ్వూనూ అది జరిగే పనేనా. సుందర్‌నే తీసుకో లతా వాళ్ల ఫాదర్ అమెరికా పంపిస్తానని మరెక్కువ ఆశ చూపిస్తుంటే, మొగ్గు చూపకుండా వుంటాడా?''

'అమెరికా కెందుకూ, స్ట్రీకింగ్ చూసేందుకా? వేసేందుకా? అమెరికా పేరెత్తితే నాకు 'స్ట్రీకింగ్' గుర్తుకొస్తుంది- అయినా ఏ పనైనా జరిగేపని కాదులే అని ఎవరికివారు తప్పుగానే బదులు, జరుగుతుందేమోననే ఆశాభావంతో సహకరించరెందుకూ-' అంది జడ చివరలు మెలిపెట్టూ అనుపమ.

''అదే, అదే? ఇండియన్స్‌లో ముఖ్యం మన తెలుగువాళ్లలో లోపించింది'' నవ్వేసింది సరళ

*　　*　　*

'లతా, ఏమిటోయ్ హడావుడి?' వస్తూనే ప్రశ్నించింది అనుపమ.

హడావుడిగా టీపాయిని సోఫాని అట్నుంచి ఇటు, ఇట్నుంచి అటు సర్దించే ప్రయత్నంలో వున్న నాగభూషణంగారు తలెత్తి 'లతకు పెళ్లిచూపులమ్మా సమయానిక్కి వచ్చావు. ఆ అబ్బాయి నే కోరుకున్నట్లుగానే డాక్టరు, అందగాడే లతనీ అతన్నీ వివాహానంతరం అమెరికా పంపిస్తాను సంబంధం కుదిరి పోయినట్లే'' మాట్లాడుతున్న అయన మాటల కడ్డు వస్తూ- ''అలాగా, కట్నం యెంతండీ'' అడిగింది అనుపమ.

కట్నానిదేముంది. మాకున్నది లత ఒక్కతి. నాకు సుమారు మూడులక్షల విలువచేసే ఆస్తి వుంది అతను డాక్టరు కనుక కట్నమెక్కువ ఇస్తేమాత్రం బంగారంలాంటి పిల్లాడు'' అనుపమ విప్లవ ధోరణి నెరిగివున్న భూషణంగారు గోడ మీద పిల్లి వాటంగా చెప్పారు.

ఆయన వాలకానికి నవ్వుకుని ''ఇంతకీ ఎవరండీ ఆ అదృష్టవంతుడు?'' ఎరగనట్లు ప్రశ్నించింది లత మొహం వాడిపోయింది

''రామలింగంగారి అబ్బాయి ''

'ఓహో, అతనా, అతనిని, మా సరళకి అని నిశ్చయతాంబూలాలు ఏడాది క్రితమే పుచ్చుకొన్నట్లున్నారే ఇతను రెండో అతనా?''

''అహా, అతనే డబ్బులేనివాడు ముందు బోలెక్కి కూర్చునట్లు, క్రింది అంతస్తు వాళ్ళకి కూడా పై అంతస్తే క్కాలనే తాపత్రయంలో ఇలాగే బోర్లగిలపడుతుంటారు. కట్నం ఇవ్వలేకపోతే అది కాన్సిల్ చేసుకున్నారు'' నిర్లక్ష్యంగా అన్నాడు

''మరి అన్యాయమండీ, చూడబోతే 'డబ్బు' ముఖ్య మనుకునే మనిషేమో అన్పిస్తున్నాడు. చపల చిత్తుడు కాబోలు'' కవ్వింపు ధోరణితో అన్నది.

''అన్యాయమేమిటమ్మా?, నిజం మాట్లాడితే సరళ కంటే మీలతే బావుంటుంది డిగ్రీగల పిల్ల కావాలని అతనూ మోజు పడ్తున్నాడు అయినా నువ్వు మార్కెట్‌లో ఓ వస్తువు చూశావు ఆ

★ ఇంగ్లీషు నవలా రచయిత్రి మేరి రసెల్ మిట్ ఫోర్డ్‌కు తన పదో యేట వరుసగా మూడు రాత్రులు కలలో 7 నంబరు కనపడించట. ఆ కల నాధారం చేసుకొని మూడుని ఏడుతో హెచ్చించి, వచ్చిన 22 నంబరు లాటరీ టిక్కెట్టు కొన్నది. తను చేసిన పొరపాటువల్ల లక్ష డాలర్ల (ఎనిమిది లక్షల రూపాయలు) బహుమతి కొట్టేసింది!

— సేకరణ, 'జయ'

---

వస్తువు నీకు నచ్చింది కొనాలనుకున్నావు సరిపడినంత డబ్బులేక మానుకున్నావు అమ్మేవాడు నీ వడిగినరేటుకి ఇవ్వలేదు... ఈలోగా నేనువచ్చి కొనుక్కున్నాను తప్పా?''

అనవసరంగా నవ్వేసింది ''హబ్బే! లతకూడా నాకు ఫ్రెండే కదండీ కాకపోతే సరళ మా దృష్టిలో అతని 'వుడ్ బి' గా నిలిచి పోయింది అఫ్‌కోర్స్ ఆ భావాన్ని ఎంతలోకి ఎవాయిడ్ చేస్తాం లెండి సుందర్‌లాంటి చేసుకోబోయేవాడే క్షణాల మీద మనసు తిప్పుకోగల సమర్థుడయితే''

చివ్వున తలెత్తి ''నువ్వు నన్నిలా డిస్కషన్‌లోకిలాగకు వాళ్ళువచ్చేటైమయింది''

లతా అనుపమ లోపలకు వెళ్ళారు. లత గదిలో మంచంమీద కూర్చున్నారు. లత మూడీగా వుండటం చూసి ''లతా! నన్ను మాస్తే నీకు కోపంగా వుందికదూ.. సరళ మన ఫ్రెండు అది పిచ్చిగా 'సుందర్' చుట్టూ ఆశలల్లుకుంది అలా అల్లుకోవటానికి సహకరించింది నువ్వూ, నేనూ కూడా దానిని అస్తమానూ మిసెస్‌సుందరం అంటూ వేళాకోళాలు పట్టించేవాళ్ళం మనకేం తెల్సు తాంబూలాలు పుచ్చేసుకుంటే పెళ్ళయిపోయినట్లే అనుకునే అమాయక ఆడపిల్లలం''

మధ్యలోనే అడ్డుకుంది లత. ''అనూ! నువ్వు నన్ను అపార్థం చేసుకోకు. మా డాడీకెంతో చెప్పాను. ఆయన వినటంలేదు ఇవ్వాళ తప్పించుకోవాలని ఎంతో ప్రయత్నించాను—ఆ టైముకు మీ ఇంటికి వచ్చేద్దామనుకున్నాను కానీ డాడీ, ఓ గంట కూడా కాలు కదప నీయటంలేదు—నేనేం చెయ్యనింకా'' మెల్లగా రహస్యం చెప్తున్నట్లు అన్నది అనుపమ మొహం లోకి వెలుగు వచ్చింది లతను గువ్చి కౌగలించుకుంది

''లతా! మోహయాని! నేనేం చేయగలనంటావేం నువ్వేంతైనా చేయగలవ్ నువ్వు నీ స్నేహితురాలి కోసమని సుందర్‌ను కాదంటావు

మరెవరో సుందరాన్ని చేసుకోరని (కొనరని) నమ్మకమేమిటి? అనవసరంగా పిచ్చివేషాలకి దిగి నిక్షేపంలాంటి సంబంధం చెడగొట్టకు అంటారు డాడీ సరళ నన్నో మిత్రద్రోహిలా చూస్తుంది కదూ -''

''లేదులే తన దురదృష్టానికే బాధ పడుతోంది—వాళ్ళ మామయ్య సంగతి నీకు తెల్సుగా ఆయనకి డౌరీ ఇవ్వటమే ఇష్టంలేదు అయినా సరళకోసం వాళ్ళ అత్తయ్య కోసం కట్నం ఇవ్వటానికి ఒప్పుకున్నారు. 'సరు' ను చిన్నప్పట్నుంచీ పెంచారు—పెళ్ళి చేస్తున్నారు సుందర్ వాళ్ళు 'సరు' ను దత్తత చెసుకొని ఆస్తి

అంతా పెళ్ళికి ముందే రాసి ఇవ్వాలనేసంకు చితత్వాన్ని బయటపెట్టారు. మామయ్య కోపదారి—తాంబూలాలనాడు ఎందుకడగ లేదంటే మీరలాగే ఇస్తారనుకున్నాము అంటారు వాళ్ళు మామయ్యేమో ఒప్పుకున్న కట్నాన్ని మించి పైసా ఎక్కువ ఇవ్వనంటున్నారు . అందుకు మాత్రం మామయ్యను మెచ్చుకోవాలి కానీ లోకం ఏమంటుందో తెల్సా! అదే కన్న కూతురయితే నిశ్చయమైన సంబం ధాన్ని తిప్పి కొట్టేవాడా! ఆపిల్ల మనసు తెలుసుకునే పితృహృదయం ఆయనకు లేదనుకుంటున్నారు.''

''అమ్మాయ్ లతా! మాటలు తర్వాత త్వరగా తయారవు'' హాల్లోనుంచి లతా డాడీ అరుపు!

''లే లతా! జడవేస్తాను రా.'' అని అను పమ లతను ముస్తాబుచేసే ప్రయత్నంలో పడింది. మరో అరగంటకు సుందర్ అతని తండ్రి వచ్చారు. ఎందుచేతో పాపం ఆడవాళ్ళెవరూ రాలేదు. సుందర్ తండ్రి రామలింగాన్కి తగని డబ్బు దాహం! ఆ దాహం ఎప్పటికయినా తీరుతుందో లేదో మరి! లతను తగినట్లు అలంకరించింది

భూషణంగారి భార్య 'స్వీట్స్ హాట్స్' తినిపించింది టీ త్రాగుతుండగా లతను పిలిచాడు లత ఆమె వెనుక అనుపమ హాల్లోకి వచ్చారు. అనుపమను ఎరుగున్న సుందర్ ఆమెనక్కడ చూస్తూనే త్రాన్పడి పోయాడు. అనవసరంగా ఓ మాటు కర్చీఫ్‌లో మొహం తుడుచుకున్నాడు. తలెత్తి లతకేసి చూడలేకపోయాడు

''ఆ అమ్మాయి మా లత స్నేహితురాలు అనుపమ'' అన్నారు భూషణంగారు ''నమస్తే! నేను లతకు 'కూడా' ఫ్రెండునే లెండి'' అంది. అనుపమ ఆ 'కూడా' లో గల అంతరార్థం సుందర్‌కు అర్థమయింది లతను ఫార్మాలటీ క్వశ్చెన్స్ వేశారు. రామలింగం అడుగకుండానే తన అంతస్తు గురించి వివరించుకున్నారు భూషణంగారు.

''రండి! మా భవనం చూద్దురు'' అంటూ రామలింగంగార్ని లేపాడు భూషణం సుందర్ లేవలేదు. మొహమాట పడ్తూ కూర్చున్నాడు. హాల్లో సుందరం లతా అనుపమ మిగిలారు! ''మీరు అదృష్ట వంతులండీ'' అంది అనుపమ సుందరా న్నుద్దేశించి ఆ 'అదృష్టం' దేన్ని గురించో ననే కుతూహలం కన్పరచలేదు. ''మగ వాళ్ళయితే ఎంత హాయి లతా! స్వీట్ హాట్ పెళ్ళిచూపుల పేరుతో రోజుకోచోట కొట్టెయ్యొచ్చు'' సుందర్ అభిమానపడి తలెత్తాడు. ఇంకొంచెం కవ్వింపు ధోరణిలో ''సుందర్‌లా నేనుకూడా ఖరీదయిన వస్తు వునేసారీ పెళ్ళికొడుకుని అయితే ఇలా పెళ్ళి చూపులకు అటెండ్ అవుతూనే జన్మంతా ఇంచక్కా గడిపేద్దును'' అనుపమ ఎటాక్ అర్థమవుతోంది ఇక ఎదుర్కోకపోతే లాభం లేదనుకున్నాడేమో

''మీ అభిరుచులేమిటి సాహిత్యం, సంగీతం లాంటి వాటిలో ప్రవేశమేమయినా వుందా?'' లత నుద్దేశించి అడిగాడు. లత పెదవి మెదిపేలోగా

''అవెందుకండీ? అవికూడా కావాలా?'' ఎంతో అమాయకత నటిస్తూ అడిగింది అనుపమ.

అక్కడ్నుంచి క్షణాలమీద పోవాలని

ట్వింకిల్ ట్వింకిల్ ఫిల్మ్‌స్టార్!

చందన అయ్యింది రంగనాథ్ నటజీవి
తానికి సిగ్నల్ రెక్కా
కదలొచ్చంటూ ఊపారు కౌముదిరెడ్డి
జండా ముక్కా
చదువూ-సంస్కారం అయ్యింది అతని
ప్రయాణానికో చక్కని ట్రాక్
మంచిమనిషి మెప్పుతో జమీందారుగా
రమ్మాయిని చేపట్టం ఎంతైనా లక్
అంతులేని ప్రేషన్లమయం అతని
జీవితం
అందులో ఆతను నిర్వహించు
పాత్రలనంతం



——జి. యన్. సూరి

ఆత్రుత పడుతున్నాడు సుందర్.

''మిష్టర్ సుందర్! మీ నాన్నగారి వెనకాలే వెళ్ళే పనిలేకపోతే నా కూడా వస్తారా? మిమ్మల్నేం చెయ్యనులెండి'' అడిగింది అనుపమ.

రాను అనే ధైర్యం నశించి ''అలాగే'' అన్నాడు సుందర్.

రామలింగంగారు భూషణంగారు సుందర్ లతల ప్రమేయంలేకుండా- 'బొమ్మలాట' ఆడుకుంటున్నట్టుగా తాంబూలాలెప్పుడు పుచ్చుకుందాం? ముహూర్తాలు ఎప్పుడు పెట్టుకుందాం పెళ్ళి ఏ సత్రంలో చేయిద్దాం. అమెరికాకు 'వీసా' లెప్పుడు సంపాయించమంటారు-?' అని మాట్లాడుకుంటూ వస్తున్నారు. మొత్తానికి భూషణంగారు ఇల్లు తోట చూపించి బాగానే ఆకట్టుకున్నారు. పెంచుకున్న తండ్రికాదు. కన్న తండ్రి. ఆస్తి మరెవ్వరికి పోతుందని భయంలేదు. ఏ సమాజానికి రాసేస్తాడనే భయంలేదు. ఆశయా లసలే లేవు. దారితప్పకుండా 'ఆస్తి' అంతా లతకే వస్తుంది. పెళ్ళికిముందే వీలునామా రాసిస్తాడట. అదీగాక అమెరికాకు పంపిస్తానంటున్నాడు. ప్రాక్టీసుకు కేపిటల్ పెడతానంటున్నాడు. ఇంకేం కావాలి?

లత సుందరం అనుపమా మొహా మొహాలు చూసుకున్నారు.

రామలింగంగారు సుందరం బయల్దేరిన అయిదు నిమిషాలకి అనుపమ బయల్దేరింది. రామలింగంగారు తనకేదో పని వుందని మధ్యలోనే విడిపోయారు. ఈ లోగా అనుపమ సుందరాన్ని కలిసింది. ఇద్దరూ నడుస్తున్నారు.

''కంగ్రాట్యులేషన్స్! ఈసారి మరీ గొప్పింటి అల్లుడు కాబోతున్నారు,'' నవ్వుతూ అంది. ఆ నవ్వులో 'సెటైర్' అర్థమయింది.

''సారీ!'' అన్నాడు సుందరం.

''నా కెందుకండీ సారీ! మిమ్మల్ని

కంగ్రాట్యులేట్ చేస్తే సారీ అంటారే! థాంక్స్ అనక '' అందుకు అతనేదో చెప్తాడని ఆశించిన అనుపమకు ఆశాభంగ మయింది

''మీ ఉద్దేశ్యం నాకర్ధమయిందిలెండి సరళ సంబంధం డ్రాప్‌చేసుకున్నా ననేగా.''

''హబ్బే' అలా ఎందుకనుకుంటాను భూషణంగారన్నట్లు వస్తువు అమ్ముకునే వాడు ఎక్కువ బేరంవస్తే అమ్ముకోక తక్కువ బేరానికే అమ్మటం ఎప్ప! వ్యాపార లక్షణంకాదు కదండీ'' అంది ఆ కవ్వింపు కయినా సుందర్ తనమీద తండ్రి ఒత్తిడిని గూర్చి చెప్తాడని ఆశించింది

''ప్లీజ్ స్టాపిట్.'' మొహం ఎర్రబడి పోతుండగా అన్నాడు అలా అంటూనే క్షణం నిలవకుండా మరోదారి వెళ్ళి పోయాడు అలా వెళ్లిపోతున్న అతనిని అలానే నిలబడి చూస్తుండిపోయింది

''ఏయ్ అనూ! ఏమిటలా రోడ్డుమీద ఆశ్చర్య భంగిమలో నిలబడిపోయావు అందరూ బొమ్మవనుకుని చూస్తున్నారు'' సహీపించాడు హరి. అతనిమాటలకు ఉలిక్కి పడి ,'' నువ్వా! ఈ భంగిమలో నన్నెపుడూ చూడలేదుగా నువ్వు అందుకని ''

''ఛా ల్లే! పోకిరీ ఎవరతను?'' అన్నాడు. గబుక్కున హరికేసి తిరిగి తీరు బాటు పడ్తున్న దానిలా 'అతనా?! అబ్బె! బ్బె! ఎవరూ లేరే'' అంది అనుపమ హరి క్షణం అనుపమ కళ్ళల్లోకి చూసి 'వెల్! నన్ను బుట్టలో వెయ్యాలని చూస్తున్నావు కదూ ''అంటూనే అనుపమ చేతిని ఒడిసి పట్టుకుని మెల్లగా నొక్కుతూ 'అనూ! నేను నిన్ను అనుమానించి ఆ ప్రశ్న అడిగాననుకున్నావు కదూ!'' అన్నాడు. 'ఆపని నాకు చాతకాధు' అన్న అతని మాటలతో అనుపమ మొహం వెలుగు నింపుకుంది.

''డియర్! ఈ అనుపమ ఈ హరిని తప్పితే వేరొకర్ని ప్రేమించదని నాకు తెలుసు'' అన్నాడు ధీమాగా.

''పోనీ ఈ హరి వేరొక అమ్మాయిని''

''ఊహుం! హరికి వున్నది ఒకటే మనసు క్షణ క్షణాన్కి రంగులు మార్చు కొనేందుకు అది ఊసరవెల్లి కాదు'' అని అనుపమ చేతిని గట్టిగా నొక్కాడు.

''సారీ హరీ! ..నా వేళ్ళు పచ్చడవు తున్నాయి. వెయ్యివదులు'' అంది అను పమ ఇద్దరూ జంటగా పార్కుకేసి నడిచారు.

హరికి విషయమంతా చెప్పింది.

''హరీ! నిన్ను చూడబట్టిగానీ లేక పోతే మొత్తం మీ మగజాతి అంతా ఇంతే ననుకుని వుండేదాన్ని ఈసారి మన 'సమాజం' ఇలాంటి వాటిల్లో కూడా జోక్యం కలుగచేసుకోవలసి వచ్చేలా వుంది-'' అంది

''సుందర్‌లాంటి యువకులు కూడా ఇలా ప్రవర్తిస్తున్నారంటే నాకే ఇన్‌సల్ట్‌గా వుంది '' అన్నాడు హరి

' పిచ్చి సరళ! దిగులుపడి పోతుంది... సుందరంకూడా వాళ్ళ నాన్న చేతిలో కీలు బొమ్మలా ఆడాలనుకున్నవాడు సరళకు గ్రీటింగ్స్ అవీ పంపి ఆశలు ఎందుకు రేపాడో '' సాలోచనగా అంది.

''మీ ఏమంటుంది?'' అడిగాడు

''ఏమంటుంది వాళ్ళ నాన్నగారి బల వంతంమీద ఇవాళ పెళ్ళి చూపులకి

★ మెసాచుట్స్‌కు చెందిన శ్రీమతి అర్థర్ స్వీనీ, నలుగురు పిల్లల తల్లి పెద్దపిల్ల డోరిస్ 17-2-1957 న, రెండో పిల్ల జీన్ 17-2-1958 న, మూడు లూపిల్ 17-2-1959 న, లియో 17-2-1960 న జన్మించారు. ఈ కరువు కాలంలో నలుగురు పిల్లల పుట్టిన రోజు పండగ ఖర్చులో మూడొంతులు కలిసిరావడం అదృష్టమే మరి!

—సేకరణ 'జయ'

---

కూర్చొందనిపించింది—సరళ దానికి ఫ్రెండేగా—లత సరళ ఫ్రెండని సుందరానికి తెలియదు భూషణంగారు రామలింగంగార్ని చాలా ప్రలోభపెట్టేశారు. ఆయన దృష్టిలో వరుళ్ళంతా మార్కెట్ లోని సరుకు సుందరంలాంటి వాళ్ళు 'స్కేరిసిటీగల కమోడిటీస్' ..డబ్బున్న వాళ్ళు బ్లాక్‌లో వస్తువులను కొన్నట్లే—

"నాకు తెలియకడగుతాను మీ సరళ మాత్రం అచ్చమైన ఆడపిల్లలా ఎందుకలా బాధపడటం? ఆమాత్రం సంబంధం మరోటి రాదనేనా? మన 'సేవా సమాజం'లో పెళ్ళి కావలసిన కుర్రాళ్ళెంతమందో వున్నారు"

"అక్కడే పొరబడుతున్నావు ఇది కేవలం దానిని పూరడించటాన్కి, దాని ప్రత్యక్షంగా అనాల్సిన మాటలు-సరళ సుందరాన్ని ప్రేమిస్తోంది ఆ ప్రేమ తాంబూలాలు పుచ్చుకోవడంతో మరింత పటిష్టంగా రూపు దాల్చుకొంది-పెద్దవాళ్ల పొరబాటు చేశారు తాంబూలాలు పుచ్చుకున్న వెంటనే పెళ్ళి చేసేయాల్సింది-నువ్వొ ప్రేమికుడివేగా ఆలోచించు. నేను నిన్ను పెళ్ళిచేసుకోను ఫొమ్మనమనగానే వేరొక అమ్మాయి, నా పాటి చేయదా? అని వెంటనే మనసు మార్చేసుకుని..."

"పూల్! ఇక మాట్లాడకు నువ్వు పొమ్మనగానే పోతా ననుకున్నావా బలవంతానా పెళ్ళిచేసుకుంటాను" హరి కోపంగా అన్నాడు

"ఏమ్మా! అంత కోపం" ంది ఉడికిస్తున్నట్లు.

"అను! సుందరానికి బలవంతంగా సరళతో పెళ్ళిచేయాలి" అన్నాడు ఏదో ఆలోచిస్తూ.

"బలవంతంగా?! " అవును! సరళంటే అతనికీ ఆకర్షణ వున్నట్లే అన్పిస్తుంది నువ్వు చెప్తున్న దాన్నిబట్టి. పీ పెళ్కిరింతలకు భిమానపడి వెళ్లాడంటున్నావు కాబట్టి అతను తండ్రి బలవంతంలో వున్నాడేమో న్పిస్తుంది "

"హరీ! నాకో 'ఐడియా' వచ్చింది. మన 'సేవా సమాజం' తరఫున ఓ సండే నాడు నువ్వెళ్లి అతనిని ఇన్వైట్ చెయ్! ఫోర్సుచెయ్! రాక తప్పదను పొగుడు! మీలాంటి యువడాక్టర్స్ మా సమాజాన్కి సందేశం ఇవ్వాలను-మొహ మాటస్థుడు గనుక వస్తాడులే అప్పుడు నేనో ట్రిక్ ప్లేచేస్తాను' అన్న అనుపమ మాటలకు—

'గెస్ట్‌గా ఇన్వైట్ చేసి ఇనసల్ట్ చేసి పంపిస్తానంటావ్. ఛ! అది బావుండదు అనూ!' అన్నాడు హరి ఆలోచనగా.

"ఇన్‌సల్ట్ కాదు హరీ—పెళ్ళి...పెళ్ళి

చేసి పంపిస్తాను.. నువ్వు, డాక్టర్ సంతోష్ కుమార్ వెళ్ళి ఇన్వైట్ చెయ్యండి. మన సమాజానికి బేడ్ నేమ్ తెచ్చే పని నే నెప్పుడూ చేయను. నేను సెక్రటరీని. ఆ మాత్రం సమాజం బాగోగుల నాకు తెలియదంటావా?' భరోసా ఇస్తున్నట్లు అన్నది.

"నీ సమర్థత మీద నా కెప్పుడూ నమ్మక ముంది. కానీ 'మేరేజ్' అనేది పర్సనల్ మేటర్—"

"అవును ఒక్కోప్పుడు దానికి పబ్లిక్ ఇంపార్టెన్స్ కూడా ఇవ్వాల్సొస్తుంది మరి-సరే ఈ విషయం నేను చూసు కుంటాను. నువ్వెళ్ళి అతన్ని మాత్రం ఇన్వైట్ చెయ్! నేను వెళ్తే అతను రాక పోవచ్చు. మనస్పీచ్ వింటానికి రమ్మంటే ఎవరూ రారుకానీ,. మీ స్పీచ్ మేము వినే అవకాశం, మీకు కలిగిస్తాం. .ఓ గార్లెండ్ వేస్తాం రమ్మంటే.. ఎవరయినా వస్తారులే" అంది ధీమాగా

"చిత్తం! తమ ఆజ్ఞ పాలిస్తాను.... ఇక నన్ను వదిలి పెట్టారా" తమాషాగా అన్నాడు.

'తక్షణం' అంటూ నవ్వింది అనుపమ తనూ లేస్తూ.

* * *

"హలో హరీ! ఏమన్నాడు సుందర్?" కౌతుకంగా అడిగింది అనుపమ. 'ఒప్పు కున్నాడు. నేను సక్సెస్ ఇక నువ్వే సక్సెస్ కావాలి."అంటూ లోపలకు వచ్చిన హరి అక్కడున్న అమ్మాయిల గుంపుని చూచి వెనకడుగువేసి "ఏయ్! అనూ! నా కంటికి ఒకళ్లు నలుగురుగా కనిపిస్తున్నా రేమిటి?" నవ్వొచ్చింది అనుపమకు."ఛాల్లే బడాయి! లింగులిటుకుమంటూ మన సమాజం మెంబర్సు పాతికమందే వస్తే ఏం బావుంటుంది ..నా క్లాస్ మేట్లుని కొట్టు కొచ్చాను" అని, అతని చేతిని పుచ్చుకు హాల్లోకి లాగింది

"ఇతను హరి! మా సమాజానికి కుడిభుజం" అంది అమ్మాయిలకు పరి చయంచేస్తూ. వినయంగా నమస్కరిం చాడు. ఆ అమ్మాలలో సరళ, లతకూడా వుండటం చూశాడు హరి.

అమ్మాయిల గుంపునుంచి దూరంగా లాక్కెళ్ళి "ఇవ్వాళ సుందరం రావటాన్కి ఒప్పుకోవటం మన అదృష్టం-వచ్చే శుక్ర వారం మంచిరోజట, తాంబూలాలు కూడా పుచ్చుకోబోతున్నారు రామలింగం గారు .. భూషణంగారూను, లత ఒకటే ఏడ్పు— లతది చాలా మంచి హృదయం హరీ!" అన్న అనుపమ మాటలకు నవ్వాడు "ఎవ్వతా వేమిటి?" అంది.

"లత, ప్రసాద్ లవర్స్ ..లత స్వార్థం కూడా లేకపోలేదు " ఎస్తుపోవటం అను పమ వంతయింది.

"ఆఁ అనూ!" పిక్స్ అయింది సుందరం వచ్చేస్తాడు."అన్నాడు సంతోష్, ప్రసాద్ మొదలైన అబ్బాయిలు, అమ్మా యిలు ఆ విశాలమైన హాల్లో పరిచిన చాపల మీద కూర్చున్నారు. రామం రికార్డ్సు వేస్తున్నాడు అందరూ సుందరంకోసం... ఆ తర్వాత జరగబోయే 'ఫన్' కోసం ఎదురుచూస్తున్నారు. సరళకు ధైర్యం నూరి పోస్తుంది అనుపమ. ప్రసాద్ వీలు చూసుకొని లతతో కబుర్లు చెప్తున్నాడు.

మరో పావుగంటకి సుందరం టిప్ టాప్‌గా తయారయి వచ్చాడు సుందరాన్ని చూడగానే హరి, అనుపమకు సౌంజ్ఞ చేశాడు. అనుపమ, లత, సరళ, హాలుకి తెరలా కట్టిన దుప్పటి వెనక్కి వెళ్ళిపోయారు.

"సరళా! ఈ గార్లెండ్ అతని మెళ్ళో వేస్తావేమిటి? ఓ ఫోటో లాగిస్తాను. " అంది అనుపమ

"అదిగో. .ఇలాంటి హాస్యాలు చేయవద్దని నిన్ను బ్రతిమాలుకుంటానే అనూ" అంది సరళ భయంగా.

"బి బ్రేవ్ సరళా! ఈ దండ ఈరోజు అతనే నీ మెడలో వేస్తాడు. "అంది అనుపమ దిలాసాగా.

"ఆ చేత్తోనే మరి రెండు దండలు తెప్పించి. నువ్వూ హరి కూడా" అంటున్న లత మాటలకు "ఆఁ మరే నీకూ ప్రసాద్‌కీ కూడా" వెక్కిరించింది. "ఉష్! నెమ్మది!" అంది సరళ.

హరి ఓ గార్లెండ్ అతనికి వేసి, ఆ చిన్న సభకు అతనిని ఆకాశాన్కి ఎత్తుతూ పరిచయం చేశాడు. ఓ పావుగంటకి అనుపమ తెరముందుకు వెళ్ళింది. హఠాత్తుగా ప్రత్యక్షమైన అనుపమను చూస్తూ ఏవేవో ఆశయాలని కోసేస్తున్న సుందర్ గొంతు నొక్కినట్లయి తడబడ్డాడు అనుపమ ఉద్దేశ్యం వినట్లుగానే లతా సరళా చెట్టా పట్టాలు వేసుకుంటూ, అనుపమ వెనకాలే వచ్చి కూర్చున్నారు

మైగాడ్! ఈ ముగ్గురమ్మాయిలు ఇక్కడెందుకున్నట్లు?! తప్పదు! ఇవాళేదో జరుగుతుంది. ఏం జరుగుతుంది? అసలు ఈ సమాజంలో 'లేడీస్' వుంటారని తనూహించలేదు.

సుందర్ స్పీచ్ క్లుప్తంగా ముగించేశాడు

అతను కూర్చోగానే అనుపమ చిర్నవ్వుతో లేచింది సుందర్ హృదయంలో రైళ్ళు పరిగెట్టసాగేయ్! ఎర్రని పీరె జాకెట్టులో పచ్చని అనుపమ మెరిసిపోతుంది. దీపశిఖలా వున్న అనుపమను చూస్తుంటే ఏమిటో తెలియని చిన్నభయం!

మిష్టర్ సుందర్!

ఉలిక్కిపడ్డాడు హరి పిలుపుకు

"ఈవిడ మా సమాజాన్కి సెక్రటరీ-ఐడియల్ విమెన్! మిస్ అనుపమాదేవి బి ఏ" పరిచయం చేశాడు హరి.

"ఈయన నాకు తెలుసును హరిగారూ! ఎలా అని అడగకండి ప్లీజ్' అదోలా అంది అనుపమ సుందర్ కుడిప్రక్కను నిలబడి "ఫ్రెండ్స్-! ఏ సమాజంలో నయినా యెంతటి ఉత్తమ ఆశయాలతో యేర్పడినా రిక్రియేషన్ ఇంపార్టెన్స్ వుండి తీరుతుంది. సుందర్‌గారి గౌరవార్థం చిన్ని వినోద కార్యక్రమం ఈ వినోద కార్యక్రమంలో మీ రందరూ అఫ్ కోర్స్ సుందరంగారు కూడా ఒక పాత్రే ఈ ప్రోగ్రామ్ పేరు 'వేలంపాట' జస్ట్ లైక్ ఎ మాక్ పార్లమెంట్. "ప్రపంచమే ఒక నాటకరంగం' అన్నాడు షేక్షిపియర్. కానీ నేను ప్రపంచమే ఒక మార్కెట్ అంటాను నాటక రంగం అనేది అర్థం కాకపోతే కావచ్చు మార్కెట్ అనేది అర్థమవుతుంది. ఈ మార్కెట్‌లో మీరూ, నేనూ అందరం కమోడిటిస్‌మే! మెన్ మేడ్ కమోడిటీస్ కాదు కాని గాడ్

మేడ్ కమోడిటీస్ ఇన్ ఏ మేన్ మేడ్ మార్కెట్. ఫ్రెష్ ఎయిర్, వాటర్ ఆర్ ది రివర్స్ హేజ్ నో వాల్యూ బట్ హేవ్ లాట్ ఆఫ్ ఇంపార్టెన్స్. అచ్చం ఆ విధంగానే స్త్రీలందరూ నేచరల్ గూడ్సు ఇకపోతే ఈ మార్కెట్‌లో అన్నిటికంటే ఖరీదయిన కమోడిటీ అంటే ఇకనమిక్ గూడ్స్ పురుషులు ప్లీజ్! డోంట్ ఇరిటేట్, ఇట్ ఈజ్ జస్ట్ ఫర్ ది సేక్ ఆఫ్ ఫన్ టేకిట్ లైట్ ఎవ్వీరిబడీ నాకు తెలుసు నా మాటలు మన మెంబర్స్ యెవరినీ ఇరిటేట్ చెయ్యవు. మనమంతా కట్నాలు లేని సమాజంకోరే వాళ్లమే ఉయ్ హేట్ ద డౌరీ సిస్టం''

సుందరానికి అర్థ మయిపోయింది. కేవలం తనను అల్లరి చేయటానికే ఏర్పడ్డ సహావేశమని "అనుపమా?యూ డెవిల్!'' కసిగా అనుకున్నాడు ఆ కసిగా అనుకో పటంలో నాలుక కరచుకున్నాడు

''అంటే మనగెట్లు సుందర్‌లాంటి వ్యక్తి స్కేర్సిటీగల కమోడిటీ మన పెద్దలు తమ మూఢత్వంతో యెటువంటి అపసవ్యం జరుపుతున్నారో మీరు చూడండి. ఇక్కడ పెళ్లి కావలసిన యువకుల కందరికీ వేలం పాట యేర్పాట యింది. ఇక్కడ పెళ్ళి కావాల్సిన లక్షాధికార్ల తాలూకు గారాబు కూతుళ్లున్నారు— వాళ్లు పాడుతారు పాట' ఇదొక రకం గేమ్!

అమ్మాయిలు, అబ్బాయిలు కూడా హుషారుగా నవ్వేశారు.

అదంతా ప్రీ ప్లాన్డు ఏమో ననే అనుమానం వచ్చింది. ముందె నిర్ణయించుకున్నట్లుగా ప్రసాద్ లేచి మన మెంబర్సులో స్కేర్సిటీగల కమోడిటీ డాక్టరు సంతోష్ ఒక్కడే కనుక అతనితో ప్రారంభించండి

సంతోష్ హుందాగా లేచి చిరునవ్వుతో వచ్చి అనుపమ ప్రక్క నిలబడ్డాడు

అతని గుణగుణాలను క్వాలిఫికేషన్స్‌నూ చెప్పి అనుపమ 'రంగు వెలవదు సుమండి ప్యూర్ బ్లాక్'' అంది. అందరూ గొల్లున నవ్వారు

ధైర్యంగల అమ్మాయిలు అబ్బాయిలు లక్షదాకా పెంచారు పాటని.

''ఒకటో బేరం రెండో బేరం, మూడో బేరం లక్ష పలుకుతున్నారు—ఏం మిష్టర్ సంతోష్ ఒప్పుకుంటారా?''

''నోనో నో మేడం మంచి బేరం వచ్చేదాకా ఆగుతాను ఈ లక్ష మా మామయ్యా ఇస్తానన్నాడు. మరో లక్ష ఎవరైనా ఇస్తే పెళ్లికి సిద్ధం.''

నవ్వులు! నవ్వులు!

ఆ నవ్వుల మధ్య యేడుస్తూ కూర్చున్న వ్యక్తి సుందర్

"లాభంలేదు మిష్టర్? వెళ్ళండి''అంది. సంతోష్ వెళ్లి తన సీట్లో కూర్చున్నాడు.

''ప్రసాద్! కమాన్'' పిలిచింది అనుపమ.

ఈ రోజుల్లో బ్యాంక్ ఉద్యోగి రేటు కూడా యెక్కువగానే వుంది. నెక్స్ కేండిటేట్‌గా ఐ ప్రిఫర్ హిమ్ మీరెవరన్నా ఎమ్ ఎల్యే కావాలనుంటే అవసరార్థం ఆదర్శాలని యెలా వల్లెవేయాలో ఇతని దగ్గర నేర్చుకోండి'' అంది.

''ప్రసాద్! యూ ఆర్ బి కమింగ్

ఓల్డ్. ఈ రేటుకి ఒప్పేసుకుంటారా.'' అనుపమ

"నోనో, నో మేడం గోల్డులాంటి మగవాడికి ఓల్డేజ్ లేదు'' ప్రసాద్ అన్నమాటకు నవ్వులు! ఇంతలో అబ్బాయిలు కొందరు అనుపమను ఉడికించటానికి "హరి! హరి''అన్నారు. అనుపమ నవ్వుకుని "హరి బాబూ! కమాన్'' అంది

"హరిబాబు! హార్ట్ తప్పితే యూనివర్సిటీ డిగ్రిలేని కాండిడేటు. ఈ కాండిడేటుకి డిమాండు వుందంటే' ముంచుకొచ్చే నవ్వు ఆపుకుని "ప్రొసీడ్'' అంది

"అనుపమ'' అన్నాడు ప్రసాద్

"ఏమిటి?'' అర్థం కాక ప్రశ్నించింది.

"బార్డర్ సిస్టం'' అనుమకు వెంటనే సిగ్గొచ్చింది. తమాయించుకుని "మిష్టర్ హరీ! హార్టుని హార్ట్‌తో కొనటానికి'' నవ్వు తెరలు తెరలుగా వస్తుంటే చెప్పలేక "ఓ. కే. నా" అంది

'ఓ కే'' అన్నాడు హరి నవ్వుతూ. అందరూ నవ్వుల మధ్య క్లాప్‌చేసి గోల చేశారు వాళ్ల మధ్య ప్రణయాన్ని తెలియని సుందర్ ఆ సందర్భాన్ని ఆలస్యంగా అర్థం చేసుకున్నాడు. ఆ కోలాహలం మధ్యనుంచి ప్రసాదే "మనగెస్టు సుందర్ గారు కూడా ఈ గేమ్‌లో పాల్గొనాల్సిందని


## ఆల్ ఇండియా పాప్యులారిటీ పోటీ

సహాయము కొరకు నమూనా

మొత్తం 21

| | | |
|---|---|---|
| 6 | 5 | 10 |
| 11 | 7 | 3 |
| 4 | 9 | 8 |

మొదటి బహుమతి. రాజ్ దూత్ మోటారుసైకిలు, రెండవ బహుమతి టేప్ రికార్డర్; మూడవ బహుమతి (100) రు 290/- విలువగల టోయో జపాన్ మోడల్ 3 బాండ్ల ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ సగం ధరకే!

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. ప్రవేశరుసుము లేదు. సాదా కాగితముపై పైన చూపించినట్లు తొమ్మిది ఖాళీ గడులు తయారు చేసుకొనవలెను.

4 (నాలుగు) నుండి 12 (పన్నెండు) వరకు గల అంకెలను ఖాళీ గదులలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా 24 (ఇరవై నాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పూరించవలెను బహుమతి గెలిచిన వారు పోస్టేజి, పాకింగ్, లైసెన్సు ఫీజులు చెల్లించవలెను. ఎంట్రీలు హిందీలోగాని, ఇంగ్లీషులోగాని పంపవలెను. ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంపవలెను.

ముగింపు తేది 30-3-75 ఫలితముల తేది 31-3-75

Director, KODEK PHILIFS (MJM-24)
P. O. Box No. 1686, Delhi-6.

అనగానే అందరూ దాన్ని డిమాండుచేశారు. సుందరం కంగారు పడిపోయి నవ్వు పులుముకుని వారించాడు.

''సరదాకేగా మీరలా కంగారు పడి పోతారు దేనికి? రేపు నిజమే అయితే ఎంత కంగారు పడిపోతారో మరి'' అంటూ అనుపమ సుందర్‌ను ఎగ్జాగరేటివ్‌గా పొగిడేసింది మధ్యలో ఆగి మిస్ లతా అండ్ సరళా వై దోంట్యూ పార్టిసిపేట్ ఇన్ దిస్ గేం. ఇప్పుడు అన్నిటికంటే ఖరీదయిన వస్తువు అమ్ముడవబోతుంది.

సుందర్ అయోమయంలో పడి పోయాడు. 'గేం!' కపిగా అనుకోబోయి మళ్లీ నాలుక కరచుకుంటానేమో ననే భయంతో ఆగిపోయాడు. అనుపమ హెచ్చ రికతో సరళ, లత గొంతు విప్పారు.

ఎంతో నెమ్మదస్తురాలయిన సరళ, తనంటే విపరీతాభిమానంగల సరళకూడా ఆ మాకింగ్ గేంలో పాల్గొంటుందని ఊహించని సుందర్ నిరుత్తరుడయాడు సరళ గురించే ఆలోచిస్తున్న అతని మనసు పశ్చాత్తాపాగ్నికి గురయింది. ఏడాది క్రితం సరళతో తన పెళ్లి నిశ్చయించి తాంబూ లాలు పుచ్చుకున్నారు కేవలం తన చదువు రీత్యా వివాహం వాయిదావేశారు. సరళ మామయ్య అభ్యుదయవాది. కట్నాలు ఇవ్వడం పుచ్చుకోవడం ఆయనకు సుత రామూ నచ్చవు. ఆయనకు పిల్లలులేని కారణంగా సరళ చిన్నప్పట్నించీ దగ్గరకు తీసి పెళ్ళిచేయ సంకల్పించారు. పెళ్ళి చూపులనాడే సరళ తానూ కూడా పరస్పరా కర్షణకు గురయారు. ఆ అకర్షణ తాంబూ లాలు పుచ్చుకోవడంతో ప్రేమ రూపం దాల్చింది. తనూ, సరళా, సందాగా మాట్లాడుకోవటం, గ్రీటింగ్స్ పంపించు కోవటం సినిమాలకు వెళ్ళటం కూడా జరి గింది! ఆలోచించసాగాడు సుందరం

ఏడాది తిరిగేసరికి రామలింగంగారికి దుర్బుద్ధి పుట్టింది. సరళ మామయ్య కట్న రూపేణా ఇస్తానన్న దానికంటే ఎక్కువ ఆఫర్స్ రావడంతో, సరళ మామయ్య తన యావదాస్తిని సరళకు ఇస్తాడో ఇవ్వడోననే భయంతోనూ, పెళ్ళికి ముందుగానే సర్వమూ సరళకు రాసి ఇవ్వాలని పేచీపెట్టారు. ఆ పేచీ వ్యవహారం నచ్చని సరళ మామయ్య, ఒప్పుకున్న కట్నానికి మించి పైసా ఇవ్వనని మొండికేశారు, నిస్సంతు అయిన సరళ మామయ్య మరో అబ్బాయిని దత్తత చేసుకోబోతున్నారనే పుకారు బంధువర్గంలో వ్యాపించింది. సంఘ సంస్కరణాభిలాష గల సరళ మేనమామ తన స్వార్జితమైన ఆస్తి ఏ సమాజానికో రాసేయగల ఉదా రుడు. అందుకే రామలింగంగారు మరింత పట్టుదల చూపారు ఈలోగ అంతకు మించిన సంపన్నులు భూషణంగారి సంబం ధం-సరళకంటె అందగత్తె అయిన లత ఆమె డిగ్రీ, ఆమె తండ్రి ఆస్తి. ఇవన్నీ చూపి ఫారిన్ వెళ్లాలనే కోరిక గల సుంద రాన్ని ప్రలోభపెట్ట ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రలోభంలోకి నెమ్మది నెమ్మదిగా జారి పోతున్నవాడు సుందరం.

మైకంలో తూలిపోతున్న వాడ్ని లాగి నిలబెట్టి నట్లయింది!

''మిష్టర్ సుందర్! కాంపిటీషన్ వచ్చింది. హూమ్ డూయూ ప్రిఫర్?''

ఏదో ఆలోచనలో భయంతో బిగుసుకు

పోతున్న సుందర్ ఉలిక్కిపడ్డాడు.

'ఆఁ' అన్నాడు.

"మీరీ గేమ్‌ని సరిగ్గా ఎంజాయ్ చేయటం లేదు" అంది అనుపమ. నీరసంగా నవ్వేశాడు. అతని మనసులో లేస్తున్న తరంగాలని అర్థం చేసుకుంది అనుపమ.

"ఈ కార్యక్రమాన్ని ఇంతటితో ఆపేస్తున్నాను. ఇదంతా ఓ సెటైర్! చదువు సంస్కారం గల మనలాంటి యువత సమాజంలో పాతుకుపోయిన దురాచారం మీద చేసే సెటైరికల్ రివల్యూషన్!

అంతవరకూ బిగపట్టిన ఊపిరి వదిలాడు సుందర్.

"లత లలితగీతం వినిపిస్తుంది. ఆ తర్వాత లాస్ట్ ఐటమ్. ఓ విధంగా పతాక సన్నివేశం ప్రారంభమవుతుంది" అంది అనుపమ. సుందర్ మనసులో ఏవేవో నిర్ణయాలు చేసేసుకుంటున్నాడు. హాయిగా, మృదుమధురంగా వినిపిస్తున్న లలిత గీతాన్ని కూడా ఎంజాయ్ చేయలేక పోయాడు.

పాట ముగియగానే అనుపమ "ఫ్రెండ్స్! ఇప్పుడు సుందర్‌గారు జస్టిస్ పాత్ర వహించాల్సి వుంది."


సుందర్ అయోమయంగా చూసాడు.

"డాక్టరేమిటి? జస్టిస్ ఏమిటి అనుకోకండి. మానవత్వం గల ప్రతి వ్యక్తి, సత్యాన్వేషణ, ధర్మాధర్మవివక్షణా జ్ఞానం గలవాళ్లందరూ జస్టిస్‌లే!"

'ఇది ఇంకోరకం ఎటాక్ కాబోలు!' అనుకున్నాడు

'నేను మీకొక కధ చెప్తాను. ఆ కధ యొక్క ముగింపు సుందర్‌గారి తీర్పుపై ఆధారపడి వుంటుంది అనుపమ టైము చూసుకొని చెప్పటం ప్రారంభించింది. 'మన సమాజంలో అతి సాధారణంగా ఎదురయే వ్యక్తుల కధ '

"అనగా అనగా ఓ అబ్బాయి. ఆ



అబ్బాయి పెళ్ళి చూపులలో ఒక అమ్మాయిని చూసాడు. ఆ మేచ్ అన్నివిధాల నచ్చి ఇరుపెద్దలూ తాంబూలాలు పుచ్చేసుకున్నారు. ఆ అమ్మాయి, అబ్బాయి పరస్పరాకర్షణకు గురయారు.కాబోయే, భార్యాభర్తలగానే వూహించుకుంటున్నారు. కానీ అబ్బాయి చదువురీత్యా వారి వివాహం మరో ఏడాదికి వాయిదా వేయబడింది. కానీ ఈలోగా రూపాయి విలువ బాగా పడిపోయి మార్కెట్‌లో వస్తువుల ధరలన్నీ పెరిగిపోయినట్లుగానే, ఆ అబ్బాయి తండ్రి కూడా, తన 'వస్తువు'కు ఆటోమేటిక్‌గా ధర పెంచేశాడు. మూఢుడైన తండ్రి, మొదటి సంబంధాన్ని కేన్సిల్ చేసుకుని, రెండో సంబంధం కోసం పడిగాపులు కాస్తుంటే చదువు సంస్కారం గల ఆ యువకుడు ఈ తరంవాడు అయిన అతనెలా ప్రవర్తించాలి. గుర్తుంచుకోండి అతను బాగా చదువుకొన్న వాడు. సంస్కారం కలవాడు!''

అనుపమ వెనక్కి తిరిగి సుందర్‌కేసి చూపింది. సుందర్ మొహంలో కత్తి వేటుకు నెత్తురు చుక్కలేనట్లు వాలిపోయింది. లతకేసి, అనుపమకేసి తలెత్తి చూడలేక పోతున్నాడు అతని అవస్థ గ్రహించి

''సుందర్ తీర్పు చెప్పేముందు చదువు సంస్కారంగల మీరంతా ఈ కథకు ముగింపు ఏమిటో చెప్పండి'' శ్రోతల నుద్దేశించి అడిగింది అనుపమ.

''చదువూ సంస్కారంగల వ్యక్తి అని మీరు నొక్కి చెప్తున్నారు కాబట్టి ఆ సంస్కారాన్ని మచ్చరాకుండా, ఆ అమ్మాయిని, తండ్రిని ఎదురించయినా పెళ్ళాడటం అతని కర్తవ్యం'' అన్నాడు సంతోష్ కుమార్. అమ్మాయిలూ, అబ్బాయిలూ అందరూ దాన్ని బలపర్చినట్లుగా ''కరెక్ట్! కరెక్ట్!'' అన్నారు.

''నిజమే! సంతోష్‌గారు చెప్పింది న్యాయం. . కానీ అతను మన మనుకున్నట్లుగా చదువూ సంస్కారంలేని మూఢుడయితే మాత్రం చెప్పలేం ''అంది లత ఎంతో ధైర్యంచేసి

''చెప్పలేమంటా రేమిటీ? అప్పుడు సంస్కారంగల వాళ్ళ మని బోరవిరుచుకు తిరుగుతున్న మనమైనా అతన్కి బుద్ధి చెప్పాలి'' ప్రసాద్ దుడుకుగా అన్నాడు. సుందర్ గుండెలు దడదడ లాడేయ్

''ఇదే మీ చెల్లెళ్ళూ, అక్కలూ అయితే ఏ న్యాయం చెప్తారో ఆ న్యాయాన్నే చెప్పండి స్వధర్మానికో న్యాయం పరధర్మానికో న్యాయం అన్నట్లుగా చెప్పకండి ప్రసాద్, అసలే మీ మాటలు నమ్మలేం'' హాస్యంగా అంది అనుపమ

అందరూ నవ్వేశారు.

'సరే మీరు చెప్పిన న్యాయం ఇప్పుడు రూపు దాల్చబోతుంది అంటే సుందర్ తన వ్యక్తిత్వాన్ని నిరూపించుకుంటున్నారు. ఆ కథలోని యువకుడే సుందర్! ఆ అమ్మాయి సరళాదేవి . సుందర్‌గారు మన యువతరాన్కి ఆదర్శ యువకులు! ఆయన ''

'అనుపమా' సుందర్ కంగారుగా పిలిచాడు.

సరళ బెదిరిపోయి చూస్తుంది

''ఏం సుందర్‌గారూ! మీ న్యాయం వేరొకలావుందా?'' అడిగింది అనుపమ.

ఓల్డ్. ఈ రేటుకి ఒప్పేసుకుంటారా.'' అనుపమ

''నోనో, నో మేడం గోల్డులాంటి మగ వాడికి ఓల్డేజ్‌లేదు'' ప్రసాద్ అన్నమాట లకు నవ్వులు! ఇంతలో అబ్బాయిలు కొందరు అనుపమను ఉడికించటానికి "హరి!హరి''అన్నారు అనుపమ నవ్వుకుని ''హరి బాబూ! కమాన్'' అంది.

''హరిబాబు! హార్ట్ తప్పితే యూని వర్సిటీ డిగ్రీలేని కాండిడేటు ఈ కాండి డేటుకి డిమాండు వుందంటే' ముంచు కొచ్చే నవ్వు ఆపుకుని ''ప్రొసీడ్'' అంది

''అనుపమ'' అన్నాడు ప్రసాద్. ''ఏమిటి?'' అర్థం కాక ప్రశ్నించింది.

''బార్టర్ సిస్టం'' అనుమకు వెంటనే సిగ్గొచ్చింది. తమాయించుకుని ''మిష్టర్ హరీ! హర్ట్‌ని హార్ట్‌తో కొనటానికి'' నవ్వు తెరలు తెరలుగా వస్తుంటే చెప్పలేక ''ఓ. కే. నా'' అంది

''ఓ కే'' అన్నాడు హరి నవ్వుతూ. అందరూ నవ్వుల మధ్య క్లాప్‌చేసి గోల చేశారు వాళ్ల మధ్య ప్రణయాన్ని తెలి యని సుందర్ ఆ సందర్భాన్ని ఆలస్యంగా అర్థం చేసుకున్నాడు. ఆ కోలాహలం మధ్యనుంచి ప్రసాదే ''మనగెస్టు సుందర్ గారు కూడా ఈ గేమ్‌లో పాల్గొనాల్సిందని


# ఆల్ ఇండియా పాప్యులారిటీ పోటీ

సహాయము కొరకు నమూనా

మొత్తం 21

| | | |
|---|---|---|
| 6 | 5 | 10 |
| 11 | 7 | 3 |
| 4 | 9 | 8 |

మొదటి బహుమతి రాజ్ దూత్ మోటారుసైకిలు; రెండవ బహుమతి టేప్ రికార్డర్; మూడవ బహుమతి (100) రు. 290/- విలువగల టోయో జపాన్ మోడల్ 3 బాండ్ల ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ సగం ధరకే!

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. ప్రవేశరుసుము లేదు. సాదా కాగితముపై పైన చూపించినట్లు తొమ్మిది ఖాళీ గడులు తయారు చేసుకొనవలెను.

4 (నాలుగు) నుండి 12 (పన్నెండు) వరకు గల అంకెలను ఖాళీ గదులలో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా 24 (ఇరవై నాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పూరించవలెను. బహుమతి గెలిచిన వారు పోస్టేజి, పాకింగ్, లైసెన్సు ఫీజులు చెల్లించవలెను. ఎంట్రీలు హిందీలో గాని, ఇంగ్లీషులోగాని పంపవలెను. ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంప వలెను.

ముగింపు తేది 30-3-75 ఫలితముల తేది 31-3-75

Director, KODEK PHILIFS (MJM-24)
P. O. Box No. 1686, Delhi-6.

అనగానే అందరూ దాన్ని డిమాండుచేశారు. సుందరం కంగారు పడిపోయి నవ్వు పులుముకుని వారించాడు

''సరదాకేగా మీరలా కంగారు పడిపోతారు దేనికి? రేపు నిజమే అయితే ఎంత కంగారు పడిపోతారో మరి'' అంటూ అనుపమ సుందర్‌ను ఎగ్జాగరేటివ్‌గా పొగిడేసింది మధ్యలో ఆగి మిస్ లతా అండ్ సరళా వై డోంట్యూ పార్టిసిపేట్ ఇన్ దిస్ గేం. ఇప్పుడు అన్నిటికంటే ఖరీదయిన వస్తువు అమ్ముడవబోతుంది.

సుందర్ అయోమయంలో పడిపోయాడు. 'గేం!' కసిగా అనుకోబోయి మళ్లీ నాలుక కరచుకుంటానేమో ననే భయంతో ఆగిపోయాడు. అనుపమ హెచ్చరికతో సరళ, లత గొంతు విప్పారు

ఎంతో నెమ్మదస్తురాలయిన సరళ, తనంటే విపరీతాభిమానంగల సరళకూడా ఆ మాకింగ్ గేంలో పాల్గొంటుందని ఊహించని సుందర్ నిరుత్తరుడయాడు సరళ గురించే ఆలోచిస్తున్న అతని మనసు పశ్చాత్తాపాగ్నికి గురయింది ఏడాది క్రితం సరళతో తన పెళ్లి నిశ్చయించి తాంబూలాలు పుచ్చుకున్నారు కేవలం తన చదువు రీత్యా వివాహం వాయిదావేశారు. సరళ మామయ్య అభ్యుదయవాది. కట్నాలు ఇవ్వడం పుచ్చుకోవడం ఆయనకు సుతరామూ నచ్చవు. ఆయనకు పిల్లలులేని కారణంగా సరళ చిన్నప్పట్నించీ దగ్గరకు తీసి పెళ్ళిచేయ సంకల్పించారు. పెళ్ళి చూపులనాడే సరళ తానూ కూడా పరస్పరాకర్షణకు గురయారు. ఆ ఆకర్షణ తాంబూలాలు పుచ్చుకోవడంతో ప్రేమ రూపం దాల్చింది. తనూ, సరళా, సరదాగా మాట్లాడుకోవటం, గ్రీటింగ్స్ పంపించుకోవటం సినిమాలకు వెళ్ళటం కూడా జరిగింది! ఆలోచించసాగాడు సుందరం.

ఏడాది తిరిగేసరికి రామలింగంగార్కి దుర్బుద్ధి పుట్టింది సరళ మామయ్య కట్నరూపేణా ఇస్తానన్న దానికంటే ఎక్కువ ఆఫర్స్ రావడంతో, సరళ మామయ్య తన యావదాస్తిని సరళకు ఇస్తాడో ఇవ్వడోననే భయంతోనూ, పెళ్ళికి ముందుగానే సర్వమూ సరళకు రాసి ఇవ్వాలని పేచీపెట్టారు. ఆ పేచీ వ్యవహారం నచ్చని సరళ మామయ్య, ఒప్పుకున్న కట్నానిక్కి మించి పైసా ఇవ్వనని మొండికేశారు. నిస్సంతు అయిన సరళ మామయ్య మరో అబ్బాయిని దత్తత చేసుకోబోతున్నారనే పుకారు బంధువర్గంలో వ్యాపించింది సంఘ సంస్కరణాభిలాష గల సరళ మేనమామ తన స్వార్జితమైన ఆస్తి ఏ సమాజానికో రాసేయగల ఉదారుడు. అందుకే రామలింగంగారు మరింత పట్టుదల చూపారు ఈలోగా అంతకు మించిన సంపన్నులు భూషణంగారి సంబంధం-సరళకంటె అందగత్తె అయిన లత ఆమె డిగ్రీ, ఆమె తండ్రి ఆస్తి, ఇవన్నీ చూపి ఫారిన్ వెళ్లాలనే కోరిక గల సుందరాన్ని ప్రలోభపెట్ట ప్రయత్నిస్తున్నారు. ఆ ప్రలోభంలోకి నెమ్మది నెమ్మదిగా జారిపోతున్నవాడు సుందరం.

మైకంలో తూలిపోతున్న వాడ్ని లాగి నిలబెట్టి నట్లయింది!

''మిష్టర్ సుందర్! కాంపిటీషన్ వచ్చింది. హూమ్ డూయూ ప్రిఫర్?''

ఏదో ఆలోచనలో భయంతో బిగుసుకు

★ 'నీ సమాధిపై నా కసితీర గంతులేస్తాన'న్న తన గయ్యాళి భార్య ప్రతినను చెడగొట్టేందుకు శామ్యుల్ బాల్విన్ అనే ఓ ఇంగ్లీషాసామీ తన శవాన్ని సముద్రంలో పాతిపెట్టించుకొన్నాడట! ఇది 20-5-1736 న జరిగిన సంఘటన.

సేకరణ 'జయ'

---

"అహ( హ కాదు" కంగారుగా అనేశాడు.

సుందరాన్ని ఆకాశాన్కి ఎత్తి పొగిడేసింది. ఆ పొగడ్తలకు కుంచించుకు పోయాడు ఏమైనా సరే సరళనే పెళ్ళి చేసుకోవాలనే నిశ్చయాన్కి వచ్చేశాడు.

"వారిరువురు మన సమాజంలో మన ఆధ్వర్యం క్రింద దండలు మార్చుకొంటారు ఏం సుందర్ రెడీయేనా" అడిగింది.

'సుందర్ హిపిప్ ప్ హుర్రే' హుషారయిన వాళ్ళు అరిచారు. సుందరం దగ్గరకు వచ్చి కంగ్రాట్యులేట్ చేశారు.

సుందరానికి ఒక్కసారి మెలుకువ వచ్చినట్లయింది. అంతదాకా కొయ్యలా బిగుసుకుపోయిన అతను ఆ హుషారయిన వాతావరణంలోంచి చైతన్యం పుంజుకున్నట్లు లేచాడు.

"చేసిన తప్పు ఒప్పుకోవటంలో కూడా హాయి వుంటుందని నాకు తెలియదు కానీ ఒప్పుకోకుండా దానిని ఒడిలో నిప్పులా వుంచుకోవటం కూడా నాకు సాధ్యం కావటంలేదు. కానీ మీ అందర్కీ ఓ చిన్న నిజమైన ఎడ్వైజ్ పెళ్ళి కావలసిన మీ రందరూ 'మారేజ్'ని మీ పర్సనల్ మేటర్‌గా తీసుకుని స్వయం నిర్ణయం చేసుకునే అధికారం పొందండి....నాలా పెద్దవాళ్ల ఒత్తిడికి లోబడి తప్పటడుగులు వేయ కోకండి-అనుపమగారు చెప్పినట్లు నేనూ సరళా మీ ముందు దంపతులం కాబోతున్నాము దీనికి మీ రందరూ సాక్షులు-" అన్నాడు నిండుగా నవ్వుతూ. సరళ కళ్లు రెపరెప లాడించింది.

హరి, అనుపమా ఆశ్చర్యానందాలలో మునిగిపోయారు లత, సిగ్గుపడుతున్న సరళను లేపి సుందర్ సరసకు తెచ్చింది- అనుపమ కర్టెన్ వెనక్కి పరిగెత్తి తయారుగా వుంచిన దండలు తెచ్చింది. అప్పటికప్పుడు కిరణ్‌కుమార్ వారి వివాహ జీవితాన్కి శుభకాంక్షలు తెలుపుతూ కవిత చదివాడు. వారిరువురు దండలు వేసుకున్న తర్వాత ప్రసాద్ ఫోటో తీశాడు.

'సరళా! నన్ను క్షమించు' అన్నాడు సమయం చూచి సుందర్. సరళ సిగ్గుపడిపోయి ఉష్! అంది. అనుపమకు ఎంతో హాయిగా వుంది. ఆనందంతో, ఉత్సాహంతో మెరుస్తున్న అనుపమను దీక్షగా చూసాడు హరి.

"సుందర్! మీరిలాగే . సరళ మామయ్య దగ్గరకి వెళ్ళి ఆయన ఆశీర్వాదాలు, మీ నాన్నగారి ఆశీర్వాదాలు పొందండి" అన్నది అనుపమ.

ఈ శుభ సందర్భంలో 'టీ' అంటూ సంతోష్ ఎదురుగావున్న హోటల్‌కి వెళ్ళి ఆర్డరిచ్చి వచ్చారు. మరో గంటకి హాలంతా ఖాళీ అయిపోయింది—ఆ హాల్లో అనుపమా, హరీ మిగిలారు.

"నా కివాళ ఎంతో సంతోషంగావుంది

హరీ''

''అనూ! సుందర్‌కి పెళ్ళి చేశావు మరి నా కెప్పుడు చేస్తావు?'' అడిగాడు.

''అంత తొందర అయితే ఎలా సార్! లేట్ మారెజ్‌స్ కూడా ఒన్ ఆఫ్ ది మేటర్స్ ఆఫ్ ఫామిలీ ప్లానింగని మాల్థస్ చెప్పాడు.. అందుకని మనం దేశోపకరణమైన..'' అని చిలిపిగా నవ్వుతున్న అనుపమ నవ్వు హరికి మత్తెక్కించింది

''అనూ!'' అన్నాడు ఆమెను చేయి చాచి దగ్గరకు లాగుతూ ఆ పిలుపులో తేడాని అర్థంచేసుకున్న అనుపమ 'ఓ! నేను వెళ్తా హరీ మనిద్దరమే వున్నా మిక్కడ. చాలా ప్రమాదమే తెచ్చేలా వున్నావు ' తన భుజాలమీద అతని చేతులని తోసేయటానికి ప్రయత్నిస్తూ అంది.

''అంత ప్రమాదం రానీనులే పిల్లా. .''

''ఊహూ అబ్బ! వదులు హరీ! మనిద్దరం పెద్దవాళ్ళు అంగీకరించని పెళ్ళి చేసుకోబోతున్న వాళ్లం తొందర పడ కూడదు—మనకి సరియైన ఫైనాన్షియల్ పొజిషన్ రావాలి-ప్రేమ తినే వస్తువు కాదుగా మరి అదే తింటూ బ్రతికేయటానికి .. నాకూ జాబ్ రానీ...ఆ మరుక్షణమే మన పెళ్లి'' అంది బుజ్జగిస్తూ.

''నీకంత పట్టుదల దేనికి'' అడిగాడు హరి సీరియస్‌గా. అతని సీరియస్‌నెస్ గమనించి ''నీకు తెలియదు హరీ! ఎంత హాటుగా ప్రేమించుకున్న వాళ్ల మధ్య


అందరు చదివితీరవలసిన పుస్తకము

## సెక్సు విజ్ఞానార్జనకు మొదటిమెట్టు

# వాత్స్యాయన కామసూత్రాలు

ధనికొండ రచన

ఇందులో నాలుగుజాతుల స్త్రీలవర్ణన, వేశ్యలు, వారి కౌశలం వశీకరణ మున్నగు శృంగార విషయములు, అతిసులభశైలిలో వ్రాయబడినవి. ఇంకా ఎన్నో తెలుసుకొనవలసిన విషయములు చదువరులు చదివితేనే తెలియగలవు. ముచ్చటయిన ముద్రణ, మూడురంగుల ముఖచిత్రము.

కొన్ని ఫుల్ పేజీ ముఖ్య చిత్రములుగల పుస్తకం వెల రు. 10/- పోస్టేజి అదనము ఇటువంటి గ్రంథము తెలుగులో మున్నెన్నడు వెలువడలేదు.

**బాలసరస్వతీ బుక్ డిపో.**

మద్రాసు-600001. ఫోన్: 29868

నయనా, సరియైన ఆర్థికస్థితి లేకపోతే ... రవరవలు లేస్తాయి. అలా రావటం నాకిష్టం లేదు-అదీగాక కట్నం పోగొట్టుకున్నానని నువ్వూ ''

బలంగా పట్టుకున్న తన చేతులను హఠాత్తుగా విదిలించగానే తూలిపోయింది. అనుపమ. గబుక్కున పొదివి పట్టుకున్నాడు హరి హరికి దగ్గరగా అనుపమ'

'హరీ' అని ఎవరిదో పిలుపు. ప్రసాద్ లోపలకు వచ్చేశాడు. అక్కడే వదిలేసిన తన కెమేరా తీసుకుని వెళ్ళిపోతూ ''అనుపమా! మీ రిద్దరూ ఇలా లేట్ చేస్తూ కూర్చుంటే, నేనే పూనుకుని చేయాల్సి వచ్చేలావుంది''-అన్న ప్రసాద్ మాటలకు అందంగా సిగ్గుపడింది అనుపమ 'ఆ ఛాన్సు మీకేం ఇవ్వను లెండి'' అంది. ''లాభం లేదోయ్ జీవన తరంగాలులో విజయ్‌లా అనుపమను నువ్వు బలవంతంగా పెళ్లాడ్డం తప్పదు-'' ప్రసాద్ హరిని రెచ్చగొట్టి నట్టు అన్నాడు వెళ్ళిపోతూ.

అనుపమకు కూడా తమ మధ్య ప్రణయం అందరకూ తెల్సి, తాము పెళ్ళి చేసుకునేందుకు నిశ్చయించుకునీ ఇలా 'లేట్' చేయడం అర్థరహితంగా తోచింది. అందుకే-''హరీ! నీ ఇష్టం నా అభ్యంతరాలేమీ లేవు-'' అనేసింది హరి మొహంలో వేయి సూర్యుల కాంతి అతని కన్నుల్లో కోటి దీపాల వెలుగు-ఆ వెలుగులో మెరిసి పోతున్న అనుపమ!

★




# శ్రీ బాలాజీ వైద్యశాల

డా॥ పి. కుమారస్వామి దేవర
మార్వాడీ గుడివద్ద ఫోన్ 551, తెనాలి (ఏ పి)
బ్రాంచి 9-D, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17
దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగ కాలమందు అకస్మాత్తుగా కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్యస్తంభన కలిగి హాయి నిచ్చును అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది) స్వప్నస్థులు, కుష్ఠు - బొల్లి, చర్మ వ్యాధులు హెర్నియా (గిలక), పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును ఉబ్బసం, క్షయ, ఆయాసం, దగ్గులకు ఉచిత వైద్యం. రండి

వరిబీజము (బుడ్డ), హెర్నియా, మూత్రవ్యాధులు అపరేషన్ లేకుండ బాగు చేయబడును. స్వయంగా వచ్చి సంప్రదించవలెను